జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం 8 ఏప్రిల్ 2026 పేజీలు : 14



2 లో..

## ఎస్ పి ఎఫ్ ఆధ్వర్యంలో 5 కె రన్

### రబీధాన్యం కొనుగోలులో రైతులను

# ఇబ్బందులు పెడితే కఠిన చర్యలు..

ధాన్యం సేకరణ పై సమస్యలు ఉంటే జిల్లా స్థాయి కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 9963407064 కి తెలియచేయండి

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ వెల్లడి



2 లో..



## యువత స్వశక్తితో ముందుకు వెళ్లాలి... మంత్రి ఉత్తమ్

-విద్యార్థులు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను ఉపయోగించుకోవాలి

-అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను సందర్శించిన రాష్ట్ర పౌర సరఫరాల, భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి

వార్త 2లో



2

## 30 లోపు ఇంటి పన్ను చెల్లిస్తే ఐదు శాతం మాఫీ

– పుర కమిషనర్ జి. శ్రీనివాస్

### ప్రభుత్వ పథకాలు అట్టడుగు వర్గాల

## ప్రజలకు చేరాల్సిన అవసరం ఉంది..

6

భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి

రైతుల సంక్షేమం ప్రజలకు ఆర్థిక భరోసా..

ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రజల్లోకి..

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్





13

## దళారులను నమ్మి మోసపోవద్దు...

: నిడమానూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం

## ఎస్ పి ఎఫ్ ఆధ్వర్యంలో 5 కె రన్



**నాగార్జునసాగర్,ఏప్రిల్,7 ప్రజా జ్యోతి**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక యాక్షన్ 99 కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాగార్జునసాగర్ లో స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో 5 కె రన్ నిర్వహించారు.ఎస్ పి ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ డి.వి భాస్కర రావు ఆధ్వర్యంలో ఇన్స్ట్రక్టర్లు శ్రీనివాసరావు ,ప్రతాప్ నాయుడులతో ఎస్ పి ఎఫ్ డైరెక్టర్ జనరల్ స్వాతి లక్రా,జోన్ డిఐజి ఆర్ మాధవరావు ఆదేశాల మేరకు నిర్వహించిన 5 కె రన్ కార్యక్రమాన్ని జెన్కో చీఫ్ ఇంజనీర్ కార్యాలయం నుండి 420 గ్యాలరీ ముఖ ద్వారం వరకు నిర్వహించారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక యాక్షన్ 99 ప్లాన్ లో భాగంగా వారంలో ప్రతి మంగళవారం ఏదో ఒక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లుగా తెలిపారు.దీనిలో భాగంగానే స్వచ్ భారత్, రక్త దాన శిబిరం,అనాధ పిల్లలకు,పేదవారికి దుస్తులు,ఆహార పదార్థాల అందజేత లాంటి కార్యక్రమాలు నిర్వహించి ఎస్ పి ఎఫ్ విభాగాన్ని ఉన్నత స్థాయిలో నిలిచే విధంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అంతేకాక సాగర్ ప్రాజెక్ట్ పరిసర ప్రాంతాలలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాన్ని కూడా నిర్వహించనున్నట్లుగా తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ లోని జెన్కో ఎస్ పి ఎఫ్ విభాగం,సాగర్ ప్రాజెక్ట్ భద్రత విభాగం,మిర్యాలగూడకు చెందిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కరెన్సీ చెస్ట్ విభాగాలకు చెందిన 33 మంది అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# యువత స్వశక్తితో ముందుకు వెళ్లాలి... మంత్రి ఉత్తమ్

### -విద్యార్థులు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను ఉపయోగించుకోవాలి

### -అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను సందర్శించిన రాష్ట్ర పౌర సరఫరాల, భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హుజూర్ నగర్, ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి):**

యువత స్వశక్తితో ముందుకు వెళ్లాలని అందుకోసం నియోజకవర్గ యువత కోసం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి ఉత్తమ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని రామస్వామి గుట్ట వద్ద గల అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సందర్శించి భవన నిర్మాణ పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ లను ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి 46 కోట్ల రూపాయలతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ అడ్వాన్స్ సెంటర్ ను 40 కోట్ల రూపాయలతో నిర్మించడం జరిగిందని, టాటా అడ్వాన్స్ టెక్నాలజీ వారి సహకారంతో, తెలంగాణ ప్రభుత్వ సహకారంతో ఈ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని. ఇందులో ప్రస్తుతం 172 మంది విద్యార్థులు వివిధ కోర్సులో శిక్షణ తీసుకుంటు న్నారని, ఈ టెక్నాలజీ సెంటర్ ముఖ్య ఉద్దేశం నిరుద్యోగ, చదువుకున్న యువతకు వివిధ కోర్సులలో శిక్షణ ఇచ్చి వారు స్వతహాగా జీవించడానికి, ఉద్యోగం సంపాదించుకోవడానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుందని, వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి ప్రతి విద్యార్థికి ?2,000 చొప్పున స్కాలర్షిప్ ఇవ్వడం జరుగుతుందని,



ఆర్ ఓ ప్లాంట్, టాయిలెట్స్ ఇతర మౌలిక సదుపాయాలు 2,3 నెలలో పూర్తి చేయడం జరుగుతుందని, అలాగే 14 కోట్ల రూపాయలతో ఐటిఐ భవనం కూడా నిర్మించడం జరుగుతుందని దీనిలో బేసిక్ శిక్షణ ఇస్తారని, అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రంలో అడ్వాన్స్ టెక్నాలజీ శిక్షణ ఇస్తారని, మంత్రి తెలిపారు. అనంతరం మంత్రి నిర్మాణంలో ఉన్న ఐటీఐ భవనాన్ని సందర్శించి, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ కే నరసింహ, ప్రిన్సిపల్ శ్రీరాములు, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రాధికా, రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీనివాసులు, తహసిల్దార్ కవిత తదితరులు పాల్గొన్నారు.

# 30 లోపు ఇంటి పన్ను చెల్లిస్తే ఐదు శాతం మాఫీ

### – పుర కమిషనర్ జి. శ్రీనివాస్

**మిర్యాలగూడ, ఏప్రిల్ 07,( ప్రజాజ్యోతి ):**

ఈనెల 30 లోపు మున్సిపాలిటీకి ఇంటి పన్ను చెల్లిస్తే 5 శాతం మాఫీ ఇస్తామని మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్, చైర్పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు 2026 - 27 ఆర్థిక సంవత్సరం నకుగాను ఇంటి పన్నులను సకాలంలో చెల్లించాలని తెలిపారు. ఇంటి పనులను ఐ అవార్డుల్లోని బిల్ కలెక్టర్లకు,వార్డు ఆఫీసర్లకు గానీ మున్సిపల్




కార్యాలయం నందు ఏర్పాటుచేసిన కౌంటర్లలో గానీ చెల్లించాలన్నారు. లేదా ప్రభుత్వ వెబ్ సైట్ ద్వారా కూడా ఐదు శాతం మినహాయింపు తో పనులు చెల్లించాలని ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# రబీధాన్యం కొనుగోలులో రైతులను ఇబ్బందులు పెడితే కఠిన చర్యలు..

### ధాన్యం సేకరణ పై సమస్యలు ఉంటే జిల్లా స్థాయి కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 9963407064 కి తెలియచేయండి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ వెల్లడి

నల్లగొండ ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి ప్రతినిధి):రబీ ధాన్యం కొనుగోలు సందర్భంగా ఎవరైనా రైతులకు ఇబ్బందులు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ హెచ్చరించారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా, శాలిగౌరారం మండల కేంద్రంలో భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అంతేకాక శాలిగౌరారం మండలం బైరవుని బండలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఈ రబీ సీజన్ లో ధాన్యం కొనుగోలుకుగాను 408 ధాన్యం కొనుగోలు కేంద్రాల లక్ష్యంగా రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రబీలో రైతులు పండించిన గ్రేడ్ "ఏ" ధాన్యానికి క్వింటాలుకు 2389/ రూపాయలు, సాధారణ రకం ధాన్యానికి క్వింటాల్ కు 2369 /- రూపాయల మద్దతు ధర చెల్లించి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నదని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని, కొనుగోలు కేంద్రాలలో ధాన్యం సేకరణ సవ్యంగా జరిగేందుకుగాను తనతోపాటు, రెవెన్యూ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్, ఆర్డీవోలు, సంబంధిత తహసిల్దార్లు, పౌరసరఫరాల అధికారులు నిరంతరం ధాన్యం సేకరణను పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు.రబీ దాన్యం సేకరణకు సంబంధించి కొనుగోలు కేంద్రం నిర్వాహకులు లేదా ధాన్యం దిగుమతి చేసుకునే విషయంలో మిల్లర్లు రైతులను ఇబ్బందులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ధాన్యం సేకరణ పై సోషల్ మీడియాలో వచ్చే పుకార్లు, వదంతులను నమ్మవద్దని ఆయన కోరారు. రైతులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, ధాన్యం లో తేమ లేకుండా, తాలు,తరుగు ఉండకుండా ధాన్యాన్ని తూర్పారబట్టి తీసుకురావాలని కోరారు. అన్ని కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు ఏర్పాటు చేశామని, టార్పాలిన్లు , తూర్పారబట్టే యంత్రాలు, తేమ కొలిచే యంత్రాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ధాన్యం మార్కెట్ కు వచ్చే అవకాశాలను బట్టి ఆయా ప్రాంతాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరుగుతున్నదని ఆయన తెలిపారు. కొనుగోలు కేంద్రాలు లేదా మిల్లర్ల వద్ద రైతులకు ఇబ్బందులు కలిగితే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 9963407064 కు ఫోన్ చేసి తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు.స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, మండల అధికారులు, తదితరులు ఉన్నారు.



# పిడమర్తి బాబురావుకు దళిత రత్న పురస్కారం



కోదాడ టౌన్, ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి):

కోదాడ పట్టణానికి చెందిన పిడమర్తి బాబురావు దళితరత్న పురస్కారం అందుకున్నారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి ఉత్సవాల్లో ఎంఆర్పిఎస్ నాయకులు పిడమర్తి బాబురావు మాదిగకు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ సుదర్శన్ మాదిగ చేతుల మీదుగా ఆయన ఈ దళిత రత్న పురస్కారాన్ని అందుకున్నారు. ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మేడి పాపన్న, చింతాబాబు మాదిగల ఆధ్వర్యంలో సాగిన మలిదశ ఉద్యమంలో బాబురావు చేసిన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు దక్కింది. కాగా తనకు ఈ పురస్కారం లభించేందుకు సహకరించిన జిల్లా అధ్యక్షులు పాల్లేటి లక్ష్మణ్ మాదిగ, బచ్చలకూరి నాగరాజు మాదిగ లతో పాటు రాష్ట్ర, జిల్లా, కోదాడ ఎమ్మార్పీఎస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు..

# ప్రతి ధాన్యపుగింజ ను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

## - కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి
## - ఎమ్మెల్యే వేముల వీరేశం



నార్కట్ పల్లి, ఏప్రిల్ 7 ( ప్రజా జ్యోతి):

కొనుగోలు కేంద్రాల్లోకి తీసుకువచ్చిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం తెలిపారు. మండల కేంద్రంలోని రైతు సేవ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం రైతులకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, ప్రతిపక్షాలు తట్టుకోలేక రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వం ఏ ఒక్క కుటుంబానికి రేషన్ కార్డును అందించలేదని విమర్శించారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. రెండో విడత మరి కొంత మంది అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించి ప్రభుత్వం అందించే ఏ గ్రేడ్ ధాన్యానికి రూపాయలు2389, బి గ్రేడ్ ధాన్యానికి రూపాయలు2369 మద్దతు ధర పొందాలని అన్నారు. దళారులకు తక్కువ దరకు ధాన్యాన్ని విక్రయించి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, ఐత రాజు యాదయ్య, సట్టుసత్తయ్య, మామిడి సుధాకర్ రెడ్డి, జీడి మల్ల చలపతి రెడ్డి, దాసరి శివరాజ్, సర్పంచ్ దాసరి మల్లేష్ యాదవ్, తిరుగుడు నాగేష్ యాదవ్,తిరుగుడు రవి, మహాలింగం, గుండె బోయిన పద్మ, అలివేలు, మేక రమేష్ రెడ్డి, మాడుగుల యాదగిరి రావు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి):ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.మంగళవారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని రాయినిగూడెం, పిల్లలమర్రి, కుడకుడలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐకేపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు.రైతులకు మద్దతు ధర అందించాలన్నారు.మహిళా సంఘాలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో అప్పటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.నేడు రాష్ట్రంలోని సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి క్వింటాకు 500 బోనస్ అందిస్తున్నట్లు గుర్తు చేశారు.రైతులకు ఉచిత కరెంట్, రుణ మాఫీ, రైతు భరోసా, మద్దతు ధర, 500 బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని తెలిపారు.అందుకోసమే రాష్ట్రంలో సన్నాలు పండించే రైతులను ప్రోత్సహిస్తుందని అన్నారు.రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటను అమ్మాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు వెంకటి శేఖర్ రెడ్డి,ఎలుగూరి ఇందిరా వీరయ్య గౌడ్,కోడి నాగరాజు, బానోతు సైదులు,కుంభం రాజేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరీం,నాయకులు కోడి శివ, పందిరి మల్లేష్, ఏలుగూరి వెంకటేష్ గౌడ్, ఉపేందర్ రెడ్డి, డీఎంసీ రమేష్ నాయక్, ఏడిఎంసిలు వసంత్, రేణుక,టీఎంసీ శ్వేత, సిఓలు సువర్ణ, రోజా, ఆర్పీలు సంధ్యారాణి, శిరీష, ఐకెపి కేంద్రాల నిర్వాహకులు వినోద, జ్యోతి, సునిత, సోమమ్మ, మంజుల, కోటమ్మ,గౌతమి, ధనలక్ష్మి, పనీమా, రమణ, పద్మ, అనిత, సునీత, సుజాత, నాగమ్మ, మంజుల, పద్మ, బక్కమ్మ, సకీరా, రాజ్యకళ,నాగమణి, కవిత, లక్ష్మి, నాయకులు పాల్గొన్నారు.



# సమసమాజ స్థాపన కోసం సిపిఐ పోరాటం:పల్లా నరసింహ రెడ్డి



కొండా మల్లేపల్లి, ఏప్రిల్ 7(ప్రజాజ్యోతి):

సమాజంలో ఎలాంటి అంతరాలు లేకుండా సమసమాజ నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహ రెడ్డి పేర్కొన్నారు. దేశంలో 100 సంవత్సరాల చరిత్ర కలిగిన విప్లవకర పార్టీగా సిపిఐ ప్రత్యేక స్థానాన్ని సంపాదించిందన్నారు.మండల కేంద్రంలో నిర్వహించిన ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, సమాజంలో కులం, మతం, ప్రాంతం పేరుతో మనుషుల మధ్య విభజన రేఖలు గీస్తున్నారని, ఇది మానవ సమాజానికి హానికరమని అన్నారు. ప్రజల మధ్య ఉన్న వివక్షత తొలగి, అందరూ సమానంగా జీవించే సమాజం ఏర్పడాలని పిలుపునిచ్చారు.గ్రామాలు, పట్టణాల్లో దశాబ్దాలుగా పేరుకుపోయిన ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ నిరంతరం పోరాటం చేస్తుందని గుర్తు చేశారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమం నుంచి తెలంగాణ సాయుధ పోరాటం వరకు వేలాది మంది అమరవీరులు తమ ప్రాణాలను అర్పించిన ఘన చరిత్ర సిపిఐకు ఉందన్నారు.ప్రజల కోసం పనిచేసే సిపిఐ పార్టీని బలపరిచి ముందుకు తీసుకెళ్లాలని ప్రజలను కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం యుద్ధ పరిస్థితులను కారణంగా చూపిస్తూ నిత్యవసర సరుకుల ధరలను పెంచుతుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర రెడ్డి, సహాయ కార్యదర్శి పెరకేటి వెంకటాచారి, జిల్లా కౌన్సిల్ సభ్యులు డి. సుదర్శన్ రెడ్డి, వల్లమల ఆంజనేయులు, మండల నాయకులు సొమ్లా నాయక్, కల్లు చరణ్ రెడ్డి, పి. శ్రీనివాస్, పి. వీరస్వామి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# మానసిక వికలాంగుల పాఠశాలలో అన్నదానం



నల్లగొండ, ఏప్రిల్ 7(ప్రజా జ్యోతి):

పట్టణంలోని ప్రముఖ డాక్టర్ మిట్టపల్లి జనార్ధన్ సువర్ణ దంపతుల 25వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా మంగళవారం వాసవి క్లబ్ కెసిజిఎఫ్ నల్గొండ,వాసవి క్లబ్ స్ఫూర్తి ఆధ్వర్యంలో, స్థానిక సూర్యకిరణ్ మానసిక వికలాంగుల పాఠశాలలో విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. అనంతరం మానసిక వికలాంగులకు అన్నదానం పండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ తన 25వ వివాహ వార్షికోత్సవాన్ని విద్యార్థుల నడుమ జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. సేవ చేయడంలోనే ఆనందం ఉంటుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నాగలక్ష్మి సిబ్బంది వరలక్ష్మి సల్మా రాజు రాజేంద్రప్రసాద్ వాసవి క్లబ్ సభ్యులు మిట్టపల్లి వాత్సవ్ సంతోషిని మురారిశెట్టి శంకర్ నందిని పాల్గొన్నారు.



# ప్రపంచ శాంతి కోసం ట్రంప్ యుద్ధానికి బ్రేక్ వేయాలి

## అమెరికా దురాక్రమణకు వ్యతిరేకంగా నల్లగొండలో శాంతి ర్యాలీ..

**నల్లగొండ ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి):**

ప్రపంచ దేశాలపై ఆధిపత్యమే లక్ష్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై తలపెట్టిన యుద్ధాన్ని తక్షణమే నిలిపివేయాలని అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం (ఏఐపీఎస్ఓ) నాయకులు డిమాండ్ చేశారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ దేశాల దురాక్రమణ దాడులను ఖండిస్తూ ఏఐపీఎస్ఓ ఆధ్వర్యంలో స్థానిక గడియారం సెంటర్‌లో శాంతి ఉద్యమ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతి సంఘం జిల్లా అధ్యక్షులు కట్ట వెంకట్ రెడ్డి, అనంతుల శంకరయ్య, జిల్లా సమన్వయ ప్రధాన కార్యదర్శి జిల్లా యాదయ్య, గుర్రం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, అమెరికా సామ్రాజ్యవాద అహంకారంతో ప్రపంచాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకోవాలని చూస్తోందని విమర్శించారు. ప్రస్తుతం జరుగుతున్న యుద్ధం కేవలం ఇరాన్‌పైనే కాకుండా, గతంలో పాలస్తీనా, చిలీ, లిబియా వంటి దేశాలపై కూడా దాడులు చేసి అక్కడి నాయకులను హత్య చేసిన దారుణ చరిత్ర అమెరికాకు ఉందని పేర్కొన్నారు. యుద్ధాల ప్రభావంతో పెట్రోల్, గ్యాస్‌తో పాటు అన్ని నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సాధారణ ప్రజల జీవితం దుర్భరంగా మారుతోందని తెలిపారు. ఇప్పటికే ట్రంప్ విధించిన ఏకపక్ష సుంకాల ప్రభావంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నదని, మరో ఆర్థిక మాంద్యం ముంగిట్లో ఉందని అన్నారు. ప్రపంచ శాంతి కోసం ట్రంప్ యుద్ధాన్ని వెంటనే ఆపాలని, ఈ దిశగా భారత ప్రధాని అమెరికాపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. ఈ ర్యాలీకి మద్దతుగా సిపిఐ సీనియర్ నాయకులు మల్లేపల్లి ఆదిరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి లోడంగి శ్రవణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు దేప నరేందర్ రెడ్డి, నేషనల్







షరీఫుద్దీన్, బీఆర్ఎస్ నాయకులు చీర పంకాజ్ యాదవ్, జమాల్ ఖాద్రి, సిపిఎం నాయకులు పి. నర్సి రెడ్డి, నల్పరాజు సైదులు, ఎంఐఎం నాయకులు రజియుద్దీన్, ముస్లిం మత పెద్ద మౌలానా యాసర్, పాదర్ అలెగ్జాండర్, లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ రేపల మదన్ మోహన్, రేఖల భద్రాద్రి, పబ్బు వీరస్వామి, ముంతాజ్ అలీ సంఘీభావం తెలిపారు. శాంతి సంఘం నాయకులు పసల శౌరయ్య, కట్ట అనంత రెడ్డి, బుక్క ఈశ్వరయ్య, ముళ్ల ముత్యాలు, పి. బ్రహ్మచారి, సి.హెచ్. సుధాకర్ రెడ్డి, ఇదురు సాగర్, లెనిన్, కర్నాటి వెంకటేష్,నిమ్మల భీమర్జున్ రెడ్డి దశరథ తదితరులు పాల్గొన్నారు.

# ఐఏఎస్ భాస్కర్ రావుని సన్మానించిన మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్



**ఆలేరు ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్ జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావుని మంగళవారం వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో ఘనంగా సన్మానించారు అనంతరం శ్రీ యాదగిరి లక్ష్మీ నరసింహ స్వామి ప్రసాదాన్ని అందించారు. ఆలేరు మున్సిపాలిటీ అభివృద్ధికి జిల్లా అదనపు కలెక్టర్ సహాయ సహకారాలు అందించాలని కోరారు.

# జాతీయ స్థాయిలో మెరిసిన విజ్ఞాన్స్ అధ్యాపకుడు -- రూ.5 లక్షల పురస్కారం

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి)**

మండలం దేశ్‌ముఖిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీకి చెందిన ఫిజిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. సాయి శివ జాతీయ స్థాయిలో విశిష్ట ప్రతిభ కనబరిచారు. డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ నిర్వహించిన 'డేర్ టు డ్రీమ్ 5.0' ఇన్నోవేషన్ పోటీల్లో వ్యక్తిగత విభాగంలో ద్వితీయ బహుమతిని సాధించారు.



అంతరిక్ష వ్యర్థాల నిర్మూలనకు సంబంధించి "లేజర్ బేస్డ్ స్పేస్ డెబ్రిస్ రిమూవల్" అనే వినూత్న ప్రతిపాదనకు ఈ గుర్తింపు లభించింది. ఈ విజయానికి గుర్తింపుగా డీఆర్‌డీవో ఆయనకు రూ.5 లక్షల నగదు బహు మతిని ప్రదానం చేయనుంది. ఏపీజే అబ్దుల్ కలామ్ స్మారక కార్థం నిర్వహించిన ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా వేలాది మంది పరిశోధకులు పాల్గొన్నారు. డాక్టర్ సాయి శివ సాధించిన ఈ విజయంపై యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వరరావు సహా అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.



# సమగ్ర ఆరోగ్యం వైపు అడుగులు వేయాలి: డిఎంహెచ్ఓ




**నూతనకల్, ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి):**

సమగ్ర ఆరోగ్యం వైపు అడుగులు వేయాలని డిఎంహెచ్వో డాక్టర్ పెండెం వెంకటరమణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ర్యాలీ, అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే అతను నివసించే పర్యావరణంతో పాటు చుట్టూ ఉండే జంతుజాలం కూడా సురక్షితంగా ఉండాలని అన్నారు. అడవుల నరికివేత, వన్యప్రాణులు మనుషులపై ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. ఎబోలా, నిపా, కోవిడ్ 19, మంకీ ఫాక్స్ వంటి వ్యాధులు ఉదాహరణలని తెలిపారు.. లంపి స్కిన్ డిసీస్, బర్డ్ ఫ్లూ వంటి వ్యాధులపై ముందస్తు నిఘా బలోపేతం చేయాలని, కాలుష్య నియంత్రణ చేయాలని గుండె సంబంధిత వ్యాధులు మధుమేహం వంటి వ్యాధులు ప్రబలకుండా చూసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం,వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, పశుసంవర్ధక శాఖ, పర్యావరణ శాఖ, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేయాలని, పర్యావరణం ఆరోగ్యంగా ఉంటేనే మనిషికి మహాభాగ్యం లభిస్తుందని, ఆ నిదానంతోనే ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారిణి ఆశ్విత రెడ్డి, సిహెచ్ఓ చరన్ నాయక్, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# బహదూర్ పేటలో ఉచిత వైద్య శిబిరం ప్రారంభం

**ఆలేరు ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలో ఆరో వార్డు బహుదూర్ పేటలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్ ప్రారంభించారు. అనంతరం స్వయంగా వైద్య పరీక్షలు చేయించుకుని ప్రజలందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు, పల్లె దవఖాన డాక్టర్లు సరిత, సాయి తేజ,కౌన్సిలర్లు ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు



# రైతాంగానికి ముప్పుగా ప్రభుత్వ విధానాలు

– సంఘం కేంద్ర కమిటీ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి






**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి)**

మండల కేంద్రంలో జరిగిన అఖిలభారత కిసాన్ సంఘం జిల్లా మహాసభల్లో రైతాంగ సమస్యలు ప్రధానంగా చర్చకు వచ్చాయి. సంఘం కేంద్ర కమిటీ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పెద్ద కార్పొరేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. రైతులకు ఇచ్చిన రాతపూర్వక హామీలను అమలు చేయడంలో కేంద్రం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. అదేవిధంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్, తీగల సాగర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎన్నికల హామీలను పూర్తిగా అమలు చేయలేదని అన్నారు. బడ్జెట్‌లో వ్యవసాయానికి కేటాయింపులు తగ్గించడం, రైతు రుణమాఫీ, బీమా అమల్లో లోపాలు ఉన్నాయని పేర్కొన్నారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, ఈ నెల 13న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద మహాధర్నాను జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. సభలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సహాయ కార్యదర్శిలు బూరుగు కృష్ణారెడ్డి, దొడ యాదిరెడ్డి, కందడి సత్తిరెడ్డి, ప్రజాసంఘాల నాయకులు మంచాల మధు, దుబ్బాక జగన్, గూడూరు బుచ్చిరెడ్డి, పగిళ్ల లింగారెడ్డి, అందెల జ్యోతి, వడ్డేపల్లి యాదగిరి, బుగ్గ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ మున్సిపాలిటీలో కలకలం... కమిషనర్ మార్పు వెనుక మాజీ కౌన్సిలర్ భర్త చక్రం?

## కోదాడ మున్సిపాలిటీలో కలకలం రేపుతున్న 'అదృశ్య శక్తి

## మాజీ కౌన్సిలర్ భర్త ఆధిపత్యం?... సిబ్బంది సహకారంతో అధికార వ్యవస్థపై పట్టు

**కోదాడ టౌన్,ఏప్రిల్ 07 ( ప్రజా జ్యోతి):**

కోదాడ మున్సిపాలిటీలో పరిపాలన కంటే రాజకీయాలే పైచేయి సాధిస్తున్నాయన్న ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. సాధారణంగా నిశ్శబ్దంగా నడవాల్సిన మున్సిపల్ వ్యవస్థ ఇప్పుడు అంతర్గత రాజకీయాల వేదికగా మారిపోయిందని స్థానిక వర్గాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ప్రస్తుతం మున్సిపల్ కమిషనర్ మార్పు అంశం చుట్టూ తిరుగుతున్న పరిణామాలు తీవ్ర సంచలనానికి దారితీశాయి. అధికారికంగా ఎలాంటి ప్రకటనలు లేకపోయినా, లోపల మాత్రం భారీ స్థాయిలో లాబీయింగ్ జరుగుతోందన్న చర్చ జోరందుకుంది. ఇదంతా వెనుక మాజీ మున్సిపల్ కౌన్సిలర్ భర్త కీలక పాత్ర పోషిస్తున్నాడన్న ఆరోపణలు పరిస్థితిని మరింత వేడెక్కిస్తున్నాయి. అధికార హోదా లేకపోయినా, మున్సిపాలిటీలో కీలక నిర్ణయాలపై అతని ప్రభావం పెరుగుతోందని సమాచారం. తనకు అనుకూలంగా ఉండే అధికారిని కమిషనర్‌గా తీసుకురావడమే లక్ష్యంగా చక్రం తిప్పుతున్నాడన్న ప్రచారం స్థానికంగా హాట్‌టాపిక్‌గా మారింది. అయితే, ఈ వ్యవహారం ఇక్కడితో ఆగడం లేదు. ఆయనతో పాటు కొందరు మున్సిపల్ సిబ్బంది కూడా ఈ మార్పు కోసం గుట్టుచప్పుడు కాకుండా పన్నాగాలు పన్నుతున్నారన్న ఆరోపణలు మరింత సంచలనం సృష్టిస్తున్నాయి. ఫైళ్లను ఉద్దేశపూర్వకంగా నిలిపివేయడం, నిర్ణయాలను ఆలస్యం చేయడం, కొందరు అధికారులను ఒత్తిడికి గురిచేయడం వంటి చర్యలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా టెండర్లు, అభివృద్ధి పనులు, బిల్లుల క్లియరెన్స్ వంటి కీలక అంశాల్లో ఈ 'అదృశ్య శక్తి' ప్రభావం స్పష్టంగా కనిపిస్తోందని మున్సిపల్ వర్గాలు అంటున్నాయి. దీనివల్ల నిష్పాక్షిక పరిపాలన దెబ్బతింటోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇదిలా ఉంటే, ఉన్నత స్థాయిలో కూడా ఈ వ్యవహారం కోసం లాబీయింగ్ జరుగుతోందన్న వార్తలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. రాజకీయ అనుబంధాలను వినియోగించి




నిర్ణయాలను తమకు అనుకూలంగా మలుచుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ పరిస్థితులపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. మున్సిపాలిటీ ప్రజల కోసంనా... లేక కొందరి స్వార్థ ప్రయోజనాల కోసంనా?" అన్న ప్రశ్నలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. అభివృద్ధి పనులు నిలిచిపోవడం, సమస్యలు పరిష్కారం కాకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు, అధికార వర్గాలు మాత్రం ఈ ఆరోపణలను పూర్తిగా ఖండిస్తున్నాయి. మున్సిపల్ వ్యవహారాలు నిబంధనల ప్రకారమే జరుగుతున్నాయని, కమిషనర్ మార్పు సాధారణ పరిపాలనా ప్రక్రియలో భాగమని వివరణ ఇస్తున్నాయి. కోదాడ మున్సిపాలిటీలో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు సాధారణ వ్యవహారాలుగా కనిపించడం లేదు. కనిపించని చేతులు, గోప్య లాబీయింగ్, అంతర్గత రాజకీయాలు,కలిపి పరిపాలనను కుదిపేస్తున్నాయి. నిజాలు వెలుగులోకి రావాలంటే ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉంది. లేకపోతే ఈ 'అదృశ్య రాజకీయం' మరింత విస్తరించే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

# ప్రజల్లో ఆరోగ్య భద్రత విషయాల్లో అవగాహన కల్పించడం మా బాధ్యత అని వైద్యాధికారి డాక్టర్ ఫిరోజ్




**అనంతగిరి ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి):**

ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని అనంతగిరి ఆరోగ్య కేంద్ర ఆధ్వర్యంలో ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడానికి ఆరోగ్య సిబ్బంది మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. "ఆరోగ్యమే మహాభాగ్యం" అనే నినాదంతో శుభ్రమైన పరిసరాలు, సమతుల్య ఆహారం, వ్యాయామం, మానసిక ఆరోగ్యం, తల్లీ–శిశు ఆరోగ్యం, అంటువ్యాధుల నివారణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ ఫిరోజ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకోవాలని సూచించారు.

# క్రీడాకారుడికి రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేసిన కేఎంపి హెల్పింగ్ హాండ్స్

**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 7(ప్రజాజ్యోతి):**

క్రీడలలో ఎదగడానికి పేదరికం అడ్డుకారాదని కేఎంపి హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులు తెలిపారు. చింతకుంట్ల గ్రామపంచాయతీ పరిధిలోని డీఎం కుంట గ్రామానికి చెందిన యువ రగ్బీ క్రీడాకారుడు అందుగుల శివలింగ స్వామికి మంగళవారం రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. డీఎం కుంట గ్రామానికి చెందిన అందుగుల పెద్ద ముత్యాలు -- పెద్ద రమణ దంపతుల కుమారుడు శివలింగ స్వామి ప్రస్తుతం దేవరకొండలోని బీసీ గురుకుల పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. రగ్బీ ఆటపై మక్కువతో ఎనిమిదవ తరగతి నుంచే శిక్షణ ప్రారంభించి, కోచ్‌ల మార్గదర్శకత్వంలో అంచెలంచెలుగా ఎదిగి జాతీయ స్థాయి క్రీడాకారుడిగా ఎదిగాడు. పలుమార్లు రాష్ట్ర స్థాయిలో పోటీలలో పాల్గొని పతకాలు సాధించిన శివలింగ స్వామి, ఈ నెల 20న బీహార్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొననున్నాడు. ఈ నేపథ్యంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుండగా కేఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులను సంప్రదించగా, సభ్యుల సహకారంతో రూ.20 వేల సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, శివలింగ స్వామి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆడి మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. తమ ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరుకొండ రాము, కూన భానుచందర్, విప్పులపల్లి జితేందర్ యాదవ్, దండు రవికుమార్, అలుగుబెల్లి నాగార్జున రెడ్డి, పి. సైదులు, అందుగుల వెంకటేష్, గ్యార యాదగిరి, బొడ్డుపల్లి మల్లికార్జున్, అందుగుల పరమేష్, ఎండి లతీఫ్, పొగాకు మల్లేష్ యాదవ్, భోనగిరి వెంకటేష్, మలికంటి ఆంజనేయులు, భూతరాజు అంజన్ కుమార్, మహేందర్, సత్యం, రాజేందర్, విటల్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలు అట్టడుగు వర్గాల ప్రజలకు చేరాల్సిన అవసరం ఉంది..

## భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి

## రైతుల సంక్షేమం ప్రజలకు ఆర్థిక భరోసా..

## ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రజల్లోకి..

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్లగొండ ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి ప్రతినిధి ):**

ప్రభుత్వ పథకాలు అట్టడుగు వర్గాల ప్రజలకు చేరాల్సిన అవసరం ఉందని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం అయన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు, జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్లతో కలిసి నల్గొండ జిల్లా, శాలిగౌరారం మండలం, బైరవుని బండలో భైరవుని బండ



నుండి నక్కలపల్లి వరకు 8 కోట్ల రూపాయలతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న గ్రామ సంఘ బంధ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయగా, 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని, ప్రత్యేకించి గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తున్నదని, ఈ ఇండ్లు పేద వర్గాలకు అందాల్సిన అవసరం ఉందని అన్నారు .ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ద్వారా అమలు చేస్తున్న పనులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్థానిక నాయకులు ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ పథకాలు కింది స్థాయికి వెళ్లినప్పుడే అర్థమంతమవుతాయని అన్నారు. ముఖ్యమైన పనులకు మాత్రమే నిధులు వెచ్చించి పూర్తిచేసుకోవాల్సిన అవసరం ఉందని, ప్రతి గ్రామంలో ప్రాధాన్యత క్రమంలో పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. శాలిగౌరారం మండలం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి మండలాభివృద్ధికి సహకరించాలని ఆయన జిల్లా కలెక్టర్ తో కోరారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన- ప్రణాళిక 99 రోజుల రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వివిధ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతున్నదని, అందులో భాగంగా భైరవుని బండలో పలు కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన చేసినట్లు



చెప్పారు. గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు జరిగినప్పుడే గ్రామం అభివృద్ధి అవుతుందని, ప్రజలు సంతోషంగా ఉంటారని అన్నారు. ఇడుపులపాడు ,జూల వారి గూడెం ,శాలిగౌరవరం నుండి వంగమర్తి వరకు పెండింగ్ లో ఉన్న రహదారుల నిర్మాణాలను పూర్తిచేయాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో కోరారు. అలాగే నియోజకవర్గంలో చిన్నచిన్న డొంక రోడ్లు ఉన్నాయని వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందిగా ఉన్నాయని, అందువల్ల డిఎంఎఫ్ టి కింద ఈ రోడ్లను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ తో కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇస్తున్న వ్యవసాయ పనిముట్ల గురించి వ్యవసాయ అధికారులు రైతులకు తెలియజేయాలని, ప్రభుత్వం సన్నధాన్యం పండించిన రైతులకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని, ఉచిత విద్యుత్తు, సన్న బియ్యం, హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీల పెంపు, అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతున్నదన్నారు. రెండో విడత కూడా అర్హులైన వారికి ఇద్దరమ్మ ఇండ్లు వస్తాయని, ప్రజలు వారి పిల్లలని బాగా చదివించుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని, ముఖ్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ లతోపాటు, రైతు భరోసా ,రైతుల సంక్షేమం ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నదని అన్నారు. ఈ నెల 6 నుండి 11 వరకు ఆరోగ్య వారోత్సవం కింద ఆరోగ్య కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నదని జిల్లాలోని అన్ని ప్రాథమిక వైద్యఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు, ప్రధానాస్పత్రిలో ప్రజలు ఆరోగ్య సమస్యలు ఉన్నవారు అక్కడ వైద్య చికిత్సలు పొందాలని కోరారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఈ ఈ గిరిధర్, మండల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచ్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# వ్యాయామం జీవితంలో భాగం కావాలి

## - 2కే రన్ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జైవీర్

**హాలియా,ఏప్రిల్ 7(ప్రజాజ్యోతి)**

ప్రతి వ్యక్తి నడక వ్యాయామం జీవితంలో భాగంగా చేసుకుంటే శారీరక మానసిక దృఢత్వం పెరుగుతుందని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు.ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా మంగళవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని హాలియా పట్టణంలోని శ్రీ తులసి హాస్పిటల్ సౌజన్యంతో నిర్వహించిన 2 కే రన్ ఉచిత వైద్య ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి హాజరై 2కే రన్,ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైనందిన జీవితంలో ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైద్యుల సూచనలు పాటించాలని కోరారు.వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికి తులసి హాస్పిటల్ వైద్యులు మాలే సంతోష్ రెడ్డి





ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్,మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ కే రవీందర్ రెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్,సీఐ సతీష్ రెడ్డి,ఎస్ ఐ సాయి ప్రశాంత్ కౌన్సిలర్లు చెరుపల్లి ముత్యాలు,బొంగరాల యేసు రాజు,కౌన్సిలర్ సలహాదారులు నకిరేకంటి సైదులు,కడమంచి



శ్రీను,చిట్టిప్రోలు కరుణాసాగర్, మజహార్ మొయినుద్దీన్,పిల్లి ఆంజనేయులు,ఎడవల్లి రంజిత్, కాంగ్రెస్ నాయకులు కూన్ రెడ్డి కృష్ణారెడ్డి,సర్పంచ్ మాలే అరుణ సత్యనారాయణ రెడ్డి,పాండు నాయక్,కోటా నాగిరెడ్డి మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పార్టీ కార్యాలయాలు వేదికగా ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక జరగడం దౌర్భాగ్యం అని అవినీతిమయంగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియ అని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వంగవీటి శ్రీనివాసరావు

**అనంతగిరి ఏప్రిల్ 7 (ప్రజాజ్యోతి):**




కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ రూరల్ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పేరుతో చేస్తున్న మంజూరు అవినీతిమయంగా మారిందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వంగవీటి శ్రీనివాసరావు ఓ ప్రకటన ద్వారా అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక అధికారికంగా జరగడంలేదని ఆయన అన్నారు.పార్టీ కార్యాలయాలు వేదికగా ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక జరగడం దౌర్భాగ్యం అని మండిపడ్డారు.నిరుపేదలు ఇల్లు లేక గ్రామాల్లో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ అధికార పార్టీ నాయకులనే ఎంపిక చేస్తున్నారని ధ్వజమెత్తారు. అనర్హులకు ఇండ్ల మంజూరు విషయంలో గ్రామ కార్యదర్శులను వివరణ కోరగా అధికార పార్టీ నాయకులు చెప్పిన వారికి ఇండ్లు మంజూరు చేయాలని,జిల్లా అధికారులు హుకుం జారీ చేశారని చెబుతున్నారు.ఇట్టి విషయంపై జిల్లా అధికారులు సమాధానం చెప్పకుండా దాటి వేస్తున్నారని ఆయన ఆగ్రహించారు.ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో జరుగుతున్న అన్యాయాన్ని జిల్లా కలెక్టర్కు సోషల్ మీడియా వేదికగా ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. అధికార పార్టీ నాయకుల ప్రమేయం లేకుండా పారదర్శకంగా కేంద్ర ప్రభుత్వం నిధులతో మంజూరు అవుతున్న ఇందిరమ్మ అర్హులను ఎంపిక చెయ్యకపోతే బిజెపి పెద్ద ఎత్తున నిరసనలకు దిగుతుందని హెచ్చరించారు.

# 255 సర్వేనెంబర్ రైతులకు న్యాయం చేస్తా

## మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హామీ



**సంస్థాన్ నారాయణపురం,**

ఏప్రిల్ 07, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో 255 సర్వేనెంబర్ లో పోలీస్ బెటాలియన్ కు కేటాయించిన భూ బాధితులలో అర్హులైన వారికి న్యాయం చేస్తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాదులో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి నీ గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి బాధిత రైతులు కలిశారు. ఇటీవల పోలీస్ శాఖ రెండు బెటాలియన్లను ఏర్పాటు చేస్తున్నట్లుగా ప్రకటించింది. అందులో ఒకటి సంస్థాన్ నారాయణపురం, మరొకటి ఆమనగల్లులో ఏర్పాటు చేయనున్నట్టుగా ప్రకటించారు. ఈ సమస్యను రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి రైతులతో మాట్లాడిన తరువాత ఆర్డిఓ తో ఫోన్లో సంప్రదించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బాధిత రైతులలో అర్హులైన వారికి న్యాయం చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో 255 సర్వేనెంబర్ భూమి బాధితులు చిలువేరు అంజయ్య, చిలుకూరి శ్రీను, చిలువేరు కృష్ణయ్య, చిలువేరు అంజయ్య, మేఘావతు నరసింహ నాయక్, బాలోతు బాలకిషన్, చిలువేరు నరసింహ, లక్మ తదితరులు పాల్గొన్నారు.

# యువత రాజకీయాల్లో కి రావాలని దేశ సేవలో భాగస్వాములు కావాలని... రాష్ట్ర కార్యదర్శి కనగాల నారాయణ

**అనంతగిరి ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి):**

అనంతగిరి మండలం సింగారం గ్రామంలోని బూత్ నెంబర్ 162లో బిజెపి పతాకాన్ని బిజెపి కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర కార్యదర్శి కనగాల నారాయణ ఆవిష్కరించినారు.అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి గ్రామ స్థాయిలో ప్రతి కార్యకర్త కృషిచేయాలని పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధి కోసం ప్రధాని నాయకత్వంలో జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని ఆయన సూచించారు. గ్రామాల్లో బూత్ స్థాయిలో పార్టీ బలం పెంచడం ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు. యువత ఎక్కువగా రాజకీయాల్లోకి రావాలని, దేశ సేవలో భాగస్వాములు కావాలని ప్రోత్సహించారు. రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా పార్టీ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నింపబడింది. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన అందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విలువలు చిట్టిబాబు, కోదాడ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు దేవర్శెట్టి సత్యనారాయణ ,భూక్య అఖిల్ ,వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# స్త్రీ నిధి రుణాలు హాంఫట్

## రెండు కోట్లకు పైగా అవకతవకలు సోషల్ ఆడిట్‌లో బహిర్గతం... రుణాలు చెల్లించిన మహిళలకే బాకీలు చూపిన వ్యవహారం

## స్త్రీ నిధి లోన్లలో గందరగోళం - గ్రామసభల్లో మహిళల ఆగ్రహం


## పైలెట్ ప్రాజెక్ట్‌లోనే భారీ కుంభకోణం...



**చింతలపాలెం, ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి):**

చింతలపాలెం మండలంలో స్త్రీ నిధి రుణాల చెల్లింపులో భారీ అక్రమాలు చోటు చేసుకున్నట్లు తాజా ఆడిట్ నివేదికలు వెల్లడించాయి. మహిళల ఆర్థిక అభివృద్ధికి కీలకంగా భావించే ఈ వ్యవస్థలో కొంతమంది సిబ్బంది చేతివాటం ప్రదర్శించడంతో కోట్ల రూపాయల కుంభకోణం వెలుగులోకి వచ్చింది. పైలెట్ ప్రాజెక్ట్ లో భాగంగా నిర్వహించిన సోషల్ ఆడిట్ ప్రకారం మండల వ్యాప్తంగా సుమారు ?2 కోట్ల 35 లక్షల రికవరీ బాకీలు ఉన్నట్లు గుర్తించారు. ఆడిట్‌లో వెల్లడైన వివరాల ప్రకారం గుడిమల్కాపురం గ్రామంలో సుమారు ?90 లక్షలు, చింతలపాలెం వివో-1 పరిధిలో ?30 లక్షలు, పీక్లా నాయక్ తండలో ?10 లక్షల మేర బాకీలు ఉన్నట్లు గుర్తించారు. చింతలపాలెం, గుడిమల్కాపురం, పీక్లా నాయక్ తండ గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో ఈ వివరాలను ఆడిట్ బృందం ప్రజల ముందుంచగా మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము రుణాలు పూర్తిగా చెల్లించినప్పటికీ తమ పేర్లపై బాకీలు చూపుతున్నారని అధికారులను నిలదీశారు. 2020 నుండి 2024 వరకు మంజూరు చేసిన స్త్రీ నిధి రుణాల్లో లెక్కల్లో గందరగోళం, నిర్వహణలో లోపాలు, బాధ్యతారాహిత్యం ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పైలెట్ ప్రాజెక్ట్‌లోనే ఈ స్థాయి అవకతవకలు బయటపడటం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో సంబంధిత వివోలు ఆడిట్ బృందానికి వివరణ ఇస్తూ, సమస్యలను 3 నుంచి 6 నెలల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అయితే ఈ వివరణలపై గ్రామస్థులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ బాకీలు రికవరీ అయ్యేనా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఆయా గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో చింతలపాలెం సర్పంచ్ రామకోటిరెడ్డి, గుడిమల్కాపురం సర్పంచ్ పోల్నేడి నరసమ్మ శ్రీనివాస్, పీక్లా నాయక్ తండ సర్పంచ్ లాకావత్ సైదులు, ఉపసర్పంచులు, గ్రామ పెద్దలు, పంచాయతీ కార్యదర్శులు, ఆడిటర్లు, వివోలు, సీసీలు, శ్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ లలిత తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచంలో పోటీని ఎదుర్కొనేందుకు విద్యార్థులకు కంప్యూటర్ అవసరం

## పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి

## బాలవికాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కంప్యూటర్లు అందించడం అభినందినీయం

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్





**నల్లగొండ ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

ప్రస్తుత పోటీ ప్రపంచంలో పోటీని ఎదుర్కొనేందుకు విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం అవసరమని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం అయన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ,జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ లతో కలిసి నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం బైరవుని బండ, పేర్క కొండారం గ్రామాలలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ముందుగా పేర్క కొండారం గ్రామంలో పార్లమెంట్ సభ్యులు, జిల్లా కలెక్టర్లు 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డును , 7 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ఎస్ సి కమ్యూనిటీ హాల్ ను, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 4 లక్షల రూపాయల వ్యయంతో ఆధునికరించిన కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించారు. అనంతరం జిల్లా పరిషత్తు హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులు పోటీని తట్టుకొని నిలబడేందుకు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని సంపాదించాలని, విద్యార్థులకు తలెత్తే సందేహాలను ఉపాధ్యాయుల ద్వారా అలాగే గూగుల్ ద్వారా నివృత్తి చేసుకోవాలని , అందుకు కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.గ్రామస్థాయిలో ప్రజాప్రతినిధులు ప్రజలకు అవసరమైన పనులను చేసేందుకు కృషి చేయాలని, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు పేదవారికి అందేలా చూడాలని కోరారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమ పథకాలు జోడెడ్ల లాంటివని, వాటి ఫలితాలు నిరుపేదలకు అందినప్పుడే అవి సద్వినియోగం అవుతాయని అన్నారు .ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా వివిధ అభివృద్ధి ,సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతున్నదని, వాటన్నిటిని ఉపయోగించుకోవాలని కోరారు. బాలవికాస్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్లు అందించడం అభినందినీయమని అన్నారు. రాబోయే రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రానున్నందున, విద్యార్థులు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని మరింత పెంపొందించుకోవాలని, ప్రపంచాన్ని జయించే విధంగా ప్రపంచం వైపు అడుగులు వేయాలని కోరారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఈ ఈ గిరిధర్ ,సర్పంచ్ నాగలక్ష్మి ,ఎంఈఓ ,మార్కెట్ కమిటీ చైర్మన్ ,తహసిల్దార్, ఎంపీడీవో ,తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# ప్రజా సమస్యల పరిష్కారాని కై పాలకులు చొరవ చూపాలి ..సిపిఎం



**రామన్నపేట ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి)**

గ్రామాలలో నెలకొని ఉన్ ప్రజా సమస్యల పరిష్కారానికై పాలక ప్రజాప్రతినిధులు అధికారులు చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జెల్లెల పెంటయ్య అన్నారు సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా నీర్నేముల గ్రామంలో మంచినీటి ట్యాంక్ ను పరిశీలించి వారు మాట్లాడుతూ మంచినీటి ట్యాంక్ కు మెట్లు ఏర్పాటు చేయాలని శిథిలావస్థకు చేరిన మెట్ల వల్ల శుభ్రపరచడానికి వీలు లేకుండా పోయిందని శాశ్వత పరిష్కారం దిశగా ప్రజా ప్రతినిధులు అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు అనంతరం వ్యవసాయ మార్కెట్లో వడ్ల రాశులను పరిశీలన చేసి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని ఇప్పటికే వాతావరణం ఉరుములు,మెరుపులతో ఈదురు గాలులు వీయడం జరుగుతుందని అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్ మాజీ ఎంపిపి నాగటి ఉపేందర్, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి నాగటి లక్ష్మణ్ నాయకులు మేడి ముకుంద,బోయిని మల్లేశం, నాగటి అంజయ్య,పాల్వాయి చంద్ర శేఖర్ రెడ్డి, నాగటి రవి, ఏశబోయిన ముత్యాలు, ఆవుల యాదయ్య, పిట్టల నాగరాజు, యాకన్న రాములమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు

# నడిగూడెంలో మెగా హెల్త్ మెగా కంటి శస్త్ర చికిత్స శిబిరం.

## మెగా హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి

## సర్పంచ్ దున్నా శ్రీనివాస్ .

**నడిగూడెం, ఏప్రిల్ 7, ప్రజా జ్యోతి:**

స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ కోదాడ మరియు యశోద హాస్పిటల్ మలక్ పేట ఆధ్వర్యంలో తేదీ 11-4-2026 శనివారం నడిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న మెగా హెల్త్ ఒ ఈ వై ఈ క్యాంపు ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ దున్నా శ్రీనివాస్,చారుగుండ్ల ప్రవీణ రాజశేఖర్ లు మంగళవారం పత్రికా ప్రకటనలో తెలిపారు.ఈ హెల్త్ క్యాంపులో అన్నీ రకాల విభాగాల డాక్టర్స్ అందుబాటులో ఉంటారని,పరీక్షలు బీపీ,షుగర్,ఈసీజీ,2 డి ఏకో,కంటి పరీక్షలు నిర్వహించి,క్యాటరక్ట్ ఉన్నవారికి గుర్తించి.సర్జరీ కావాల్సిన వారికి సూర్యాపేట లయన్స్ హాస్పిటల్ కు బస్సు లో అదే రోజూ తీసుకెళ్లి ఆపరేషన్ చేస్తారని నిర్వహకులు తెలిపారు. ఈ క్యాంపులో సుమారు 4000 రూపాయల విలువ గల పరీక్షలను ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు గ్రామ సర్పంచ్ చరవాణి 90109 41994,ఉప సర్పంచ్ చరవాణి 9705052900 ద్వారా పేర్లు నమోదు చేసుకోగలరని తెలిపారు...



# ప్రజానాట్యమండలి నల్లగొండ జిల్లా 8 వ మహాసభలు ఘనంగా నిర్వహణ

## కళాకారులు భారీ ర్యాలీ..

నల్లగొండ ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి ): ప్రజానాట్యమండలి నల్లగొండ జిల్లా 8వ మహాసభల సందర్భంగా గడియారం సెంటర్ నుండి టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయం వరకు కళాకారులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రజానాట్యమండలి కళాకారులు ఉత్సాహంగా పాల్గొని సాంస్కృతిక ప్రదర్శనలు అందించారు. అనంతరం టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో మహాసభలు జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి ఆధ్వర్యంలో, జిల్లా కార్యదర్శులు వర్గ సభ్యులు ఆమనగంటి ఐలయ్య, చింతల విజయ అధ్యక్షతన నిర్వహించబడ్డాయి.ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ట నరసింహ హాజరై మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ.. "ప్రజానాట్యమండలి కళ కోసం కాదు, కళ ప్రగతి కోసం అనే నినాదంతో దశాబ్దాలుగా ప్రజా చైతన్యానికి అంకితమై పని చేస్తోంది. వీధి నాటకాలను పోరాట ఆయుధంగా మలుచుకొని ప్రజలలో చైతన్యం నింపుతోంది" అని పేర్కొన్నారు.సామాజిక మార్పు కోసం చైతన్యం అత్యంత అవసరమని, అదే పురోగమనానికి మార్గమని తెలిపారు. ప్రజానాట్యమండలి 82 సంవత్సరాలుగా ప్రజల జీవితంలో విడదీయరాని భాగంగా నిలిచి, ప్రజా శ్రామిక వర్గాల ఆవేదనలను కళారూపాల్లో ప్రతిబింబిస్తోందని అన్నారు.ప్రపంచీకరణ ప్రభావంతో జానపద కళలు క్షీణిస్తున్నాయని, మానవ సంబంధాలు దెబ్బతింటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ సాయుధ పోరాట వారసత్వాన్ని కలిగిన నల్లగొండ జిల్లాలో ఈ మహాసభలు జరగడం గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో వృత్తి, జానపద కళాకారులకు ప్రభుత్వ పథకాలు పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. సారథి కళాకారుల మాదిరిగా జానపద కళాకారులకు పెన్షన్లు, ఉద్యోగాలు కల్పించాలని కోరారు.అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారెంటీలను అమలు చేయాలని, ఇళ్ల స్థలాలు, బస్ పాసులు, రైలు పాసులు అందించాలని ఆయన అన్నారు. నల్లగొండ పట్టణంలో హైదరాబాద్ రవీంద్రభారతి తరహాలో మినీ రవీంద్రభారతి ఏర్పాటు చేయాలని కూడా కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర ఆఫీస్ బేరర్లు అవ్వారి గోవర్ధన్, ఎం.జె. వినోద్ కుమార్, జిల్లా ఆఫీస్ బేరర్లు మాద సైదులు, పుట్టల సైదులు, పల్లె ప్రసాద్, బట్టు రామచంద్రం, దుబ్బ రామచంద్రం, జిల్లా కమిటీ సభ్యులు చిలుకూరు బిక్షం, ఏర్పుల కవిత, గోగు అంజయ్య, అమలాపురం సుమలత, పోలేని నరేష్, దండు శంకర్, దండు సాయి, పగిల్ల యాదయ్య, రమణ, జిట్ట స్వామి, వంగూరి శ్రీశైలం, అరుణ జ్యోతి, యాదమ్మ, సుశీల, కౌసల్య, రావులమ్మ, వెంకటమ్మ, పద్మ, యశోద తదితరులు పాల్గొన్నారు.



# రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో అధికారులకు సన్మాన కార్యక్రమం

**రామన్నపేట ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి**

రామన్నపేట ప్రత్యేక నియోజకవర్గం ఏర్పాటు చేయాలని రామన్నపేట సాధన సమితి ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులకు ఈ ప్రాంతం యొక్క చరిత్రను వివరిస్తూ అధికారులుగా వారి యొక్క సహకారం ఉండాలని సన్మాన కార్యక్రమం చేయడం జరిగినది. నియోజకవర్గ పునర్విభజనలో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాత నియోజకవర్గమైన రామన్నపేట ను పరిగణలోకి తీసుకోవాలని నియోజకవర్గానికి కావలసిన అన్ని రకాల ఆఫీసులు ఉన్నాయి. నియోజకవర్గ ఏర్పాటుకు మండలంలో ఉన్న అన్ని రకాల అధికారుల సహకారం కూడా అవసరం తప్పకుండా ఉంటుంది ప్రభుత్వానికి నివేదిక ప్రభుత్వ అధికారులు మాత్రమే ఇవ్వవలసి ఉంటుంది వారి సహకారం తప్పకుండా ఉండాలని ఒకప్పుడు రామన్నపేట నియోజకవర్గం లో ఎంతోమంది గొప్ప నాయకులు అధికారులు ఈ ప్రాంత అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యారని. ఈ ప్రాంతం యొక్క భౌగోళిక పరిస్థితులు ఈ ప్రాంత ప్రజల అభిప్రాయాలను ఈ ప్రాంతంలో ఉన్న మౌలిక సదుపాయాలను నియోజకవర్గశీ ఏర్పడితే అభివృద్ధికి కావలసిన వనరులు ఈ ప్రాంతంలో ఉన్నాయని రామన్నపేట నియోజకవర్గ ఏర్పాటుకు అధికారుల అవసరం తప్పకుండా ఉండాలని నియోజకవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో రామన్నపేట సీఐ ఎన్ వెంకటేశ్వర్లుకు రామన్నపేట ఎస్సై డి నాగరాజుకు రామన్నపేట చరిత్రను వివరిస్తూ వారి యొక్క సహకారం ఉండాలని వారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సాధన సమితి అధ్యక్షులు బొడ్డుపల్లి. లింగయ్య వర్కింగ్ ప్రెసిడెంట్లు ఎర్ర రమేష్ గౌడ్, ఎస్కే చాంద్, నియోజకవర్గ సాధన సమితి నాయకులు వర్తక వ్యాపార సంఘం నాయకులు పోతరాజు. శంకరయ్య, పిఆర్పిఎస్ నియోజకవర్గ అధ్యక్షులు వరికల్ గోపాల్, టిడిపి మండల అధ్యక్షులు ఎండి





ఫజల్, తెలంగాణ ఉద్యమ నాయకులు రామన్నపేట మాజీ ఉపసర్పంచ్ గంగాపురం యాదయ్య, దళిత రత్న అవార్డు గ్రహీత తెలంగాణ ఉద్యమకారులు గడ్డం యాదగిరి , తెలంగాణ ఉద్యమకారులు డాక్టర్ నకిరేకంటి అశోక్, బిజెపి మండల నాయకులు తెలంగాణ ఉద్యమ నాయకులు ఏలూరు రవి, బీఎస్పీ మండల అధ్యక్షులు నకిరేకంటి. నరేష్ సాధన సమితి నాయకులు పెండెం రవీందర్ , బర్ల మహేష్ పాల్గొన్నారు.

# గడపగడపకి సీపీఐ కార్యక్రమం




**నాంపల్లి, ఏప్రిల్,07(ప్రజా జ్యోతి):**

గడపగడపకి సీపీఐ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని బండ తిమ్మాపురం, సుంకిశాల, ముష్టిపల్లి, దేవత్ పల్లి, ఫకీర్ పురం గ్రామాలలో సిపిఐ పార్టీ మండల బృందంతో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ అంజయ్య చారి, మండల కార్యదర్శి సుదనబోయిన రమేష్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు జనం పాట జగన్, సీపీఐ ఇంటింటి కార్యక్రము నిర్వహించారు. ఈ సందర్భంగా అంజాచారి మాట్లాడుతూ నల్లగొండ జిల్లా సమగ్ర అభివృద్ధికి చేపట్టిన ఎస్ ఎల్ బి సీ, డిండి ఎత్తిపోతల పథకం తక్షణమే పూర్తి చేయాల్సి ఉన్నది. ఉపాధి అవకాశాల పెంపొందింపుకు, పారిశ్రామిక, వ్యవసాయ, పర్యాటక అభివృద్ధికి కృషి చేయాలి. నిరుపేదలకు ఇందిరమ్మ గృహ నిర్మాణాలను చేపట్టి పాలనలో పారదర్శకత, అవినీతి లేని స్వచ్ఛమైన పాలన అందించాలని సీపీఐ డిమాండ్ చేశారు. నేడు దేశంలో నెలకొన్న పరిస్థితులలో కమ్యూనిస్టులు మరింత బలపడాలని వామపక్ష ప్రజాతంత్ర పురోగామి శక్తులు కోరుకుంటున్నాయి. అన్ని వర్గాల ప్రజలు తనవంతుగా విరాళాలు అందించి పోరాటాల వాటికి చేయూతని ఇవ్వాల్సిందిగా కోరారు.

# ఐకెపి సెంటర్ ప్రారంభించిన సర్పంచ్ వల్దాస్ సుజాత

**మిర్యాలగూడ, ఏప్రిల్ 07,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ మండలంలోని అవంతిపురంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో మంగళవారం దాన్యం కొనుగోలు కేంద్రాలు(ఐ కె పి) లను సర్పంచ్ వల్దాసు సుజాత సురేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో దాన్యం విక్రయించడం వలన గిట్టుబాటు ధర అందటమే కాకుండా, క్వింటాకు 500 రూపాయల బోనస్ అందుతుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ఓ వెంకటరెడ్డి, తహసిల్దార్ పి శ్రీనివాస్, ఆర్ ఐ కృష్ణయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాకునూరి బసవయ్య





గౌడ్, ఆలగడప, రాయినిపాలెం, ముల్కల కాలువ గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పక్కాభవనాల నిర్మాణాలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధిక ప్రాధాన్యం . సర్పంచ్ దున్నా శ్రీనివాస్.

**నడిగూడెం ,ఏప్రిల్ 7 ,ప్రజా జ్యోతి:**

ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాల నిర్మాణానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ తెలిపారు. ఎన్నో ఏళ్లుగా అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న ఎస్సీ బాలుర హాస్టల్ కు పక్కా భవనము మంజూరు కావడంతో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం హాస్టల్ భవన నిర్మాణం కొరకు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో గ్రామంలోని ప్రభుత్వ కార్యాలయాలకు అవసరమైన చోట పక్కాభవనాలు నిర్మించేందుకు కృషి చేస్తామని తెలిపారు. వారి వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, జిపిఓ కోటయ్య,వార్డు సభ్యులు నాగవరపు సరస్వతి రాము ఉన్నారు.



# నర్సరీలను పరిశీలించిన ఎపిడి బాలకృష్ణ

మిర్యాలగూడ,ఏప్రిల్ 07,( ప్రజాజ్యోతి ):
మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మిర్యాలగూడ క్లస్టర్ ఏపీడి బాలకృష్ణ మంగళవారం రుద్రారం, లక్ష్మీపురం,కొత్తగూడెం గ్రామాలలోని నర్సరీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎండలు బాగా పెరిగినందున నర్సరీలకు షేడ్ నెట్ ఏర్పాటు చేయాలని 100శాతం జర్మినేషన్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలనిసూచించారు. అదేవిధంగా పంచాయతీకార్యదర్శు లను ఫీల్డ్ అసిస్టెంట్ లను గ్రామపంచాయతీ సర్పంచ్ల ఆధ్వర్యంలో సమావేశపరిచి ఉపాధి హామీ పనులు అన్ని గ్రామాలలో చేయుటకు కూలీలను చాటింపు ద్వారా తెలియజేసి ప్రతి గ్రామానికి వంద మంది కంటే ఎక్కువగా వచ్చే విధంగా పనులు చేయించాలని ఆదేశించారు. అదేవిధంగా ఎన్ఎంఎంఎస్ ద్వారా హాజరు నమోదు చేయుటకు ప్రతి 40 మందికి కూలీలకు ఒక మెట్ ను ఎంపిక చేయాలని, మేట్ గా ఉండే వ్యక్తికి కంపల్సరిగా ఒక పెద్ద ఫోన్ ఉపాధి హామీ కార్డు ఉండి గతంలో పనిచేసిన వారికి మాత్రమేనియమించాలని 50శాతం మహిళలకు అవకాశం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఎపిఓ లావుడి సూరానాయక్, టీఎ రాజేశ్వరి ఆయా గ్రామాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు,అసిస్టెంట్లు ఉన్నారు.



# బాబ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అధినేత మజీద్ బాబా జన్మదిన సందర్భంగా పండ్ల పంపిణి

పాల్గొన్న జిల్లా గ్రంధాలయ చైర్మన్ అవేస్ చిస్తీలి



**భువనగిరి,ఏప్రిల్ 7**

(ప్రజాజ్యోతి)భువనగిరి పట్టణ 23వ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రముఖ,వ్యాపారవేత్త బాబా ఇన్ఫ్రా డెవలపర్ చైర్మన్ ఎంఏ మజీద్ బాబా,జన్మదిన సందర్భంగా శ్రీ పచ్చలకట్ట సోమేశ్వర ఆలయం చైర్మన్ కొల్లూరి రాజు ఆధ్వర్యంలో రోగులకు వయోవృద్ధులకు పండ్ల పంపిణీ నిర్వహించగా ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తీ పాల్గొని పండ్ల పంపిణీ నిర్వహించడం జరిగింది ఈసందర్భంగా అవేస్ చిస్తీ మాట్లాడుతూ ఎంఏ మజీద్ బాబా,అనునిత్యం పేద దళిత ముస్లిం బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆపద అంటే ఆదుకుంటూ తాను సంపాదించుకున్న దాంట్లో పేద ప్రజల కోసం కొంత ఖర్చు చేస్తూ సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ముఖ్యంగా నేటి రాజకీయాలలో,యువకుల పాత్ర కీలకమని ఎంతోమంది యువకులను రాజకీయాలలో ప్రోత్సహిస్తూ అన్ని విధాలుగా అండదండలంటూ నిత్యం పేద ప్రజల కోసం పనిచేయాలని ప్రజలు ఆపదలో ఉంటే ఆదుకోవాలి మంచి ఉద్దేశం కలిగి ఉన్న మజీద్ బాబా లక్ష్మీ నరసింహస్వామి వారి ఆశీస్సులతో ఆయు రారోగ్యాలతో అష్ట అయిశ్వర్యాలతో ఉండాలని ఆ భగవంతుని కోరుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో 22వ,వార్డు కౌన్సిలర్ జాలిగం విగ్నేష్ దర్గాయి హరిప్రసాద్ పడిగెల ప్రదీప్ పోత్నక్ రాహుల్ జాలిగం శివ మధు సాయి ఉపేందర్ నరేష్ పాల్గొన్నారు.

# పీఆర్సీని వెంటనే ప్రకటించాలి



సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి):గత 8 ఏళ్లుగా ఉపాధ్యాయులకు పదవ తరగతి వార్షిక పరీక్ష పేపర్ల మూల్యాంకనంలో రెమ్యునరేషన్ పెంచడం లేదని,తక్షణమే రెమ్యునరేషన్ పెంచి, కేంద్రాల వద్ద మౌలిక వసతులు కల్పించాలని బీసీ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బెల్లంకొండ రామ్మూర్తి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రంలోని భాష్యం జూనియర్ కళాశాలలో ఆయన అధ్యక్షతన బిసిటియు జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆ సంఘ జిల్లా అధ్యక్షులుగా బెల్లంకొండ సైదులు, ప్రధాన కార్యదర్శిగా నేరెళ్ల దేవరాజు, కోశాధికారిగా మండవ సైదులు, గౌరవ అధ్యక్షులుగా పోతురాజు నరసయ్య ఎన్నికయ్యారు. ఉపాధ్యా యులకు కొత్త పిఆర్సిని ప్రకటిం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ టీచర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొన్నె శంకర్ గౌడ్, నల్గొండ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటరమణ, బి.శ్రీనివాస్, ఎన్నికల పరిశీలకులు లింగాల రవి గౌడ్, మన్నూరి నాగన్న, దొంగర మహేష్, నిమ్మల శ్రీనివాస్, బైరు వీరస్వామి, నాయకులు అల్లాడి సత్యనారాయణ, సురభి శ్రీధర్, రాచకొండ నాగయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# “ఎండల్లో ఆట...చిన్నారి ఈత.. పెద్దల గుండెల్లో ఆందోళన”

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 7 (ప్రజాజ్యోతి)**

మండుతున్న ఎండలు... పాఠశాలల్లో ఒంటి పూట బడులు... మధ్యాహ్నం వరకే ముగిసే చదువు... ఇంటి దారి పట్టే చిన్నారుల కిలకిలలు ఈ దృశ్యం ప్రతి వేసవిలో కనిపించేదే. కానీ ఈ ఆనందపు నవ్వుల వెనక తల్లిదండ్రుల గుండెల్లో మాత్రం ఒక తెలియని భయం ముసురుకుంటోంది. “ఇంకా రాలేదే...” అని గడియారం వైపు చూస్తూ తల్లి మనసు ఆందోళనతో





కొట్టుకుంటోంది. బయట ఎండలో ఆడుకుంటున్నాడో, లేక కాలువ వైపు వెళ్లాడో అనే ఆలోచన ఒక్కటే ఆమెను కలవరపెడుతోంది. సమ్మర్ వచ్చేసరికి పిల్లలకు స్వేచ్ఛ ఎక్కువ. పుస్తకాల బరువు తగ్గిపోతే, ఆటల పిచ్చి పెరుగుతుంది. గ్రామాల్లో అయితే చెరువులు, కాలువలు, బావులు చిన్నారులకు ఆట స్థలాలుగా మారుతున్నాయి. “కొంచెం ఈత కొట్టేద్దాం” అనే సరదా మాట... కొన్నిసార్లు ప్రాణాల మీదకు వస్తోంది. ఈత రాని చిన్నారులు కూడా స్నేహితుల వెంట ధైర్యం చేసి నీటిలో దిగుతున్నారు. నీటి లోతు తెలియక... ఒక్కసారిగా జారి పడిపోవడం... బయటకు రాలేక ఆర్తనాదాలు చేయడం ఇవి చూస్తే గుండె చెదిరే ఘటనలు.

కొన్ని కుటుంబాల్లో అలాంటి క్షణాలు శాశ్వత గాయాలుగా మిగిలిపోతున్నాయి. “ఒక్క క్షణం చూసి ఉంటే చాలు...” అనే బాధతో తల్లిదండ్రులు కన్నీళ్లు పెట్టుకునే పరిస్థితులు తరచూ వినిపిస్తున్నాయి. పిల్లల నవ్వులు ఒక్కసారిగా నిశ్శబ్దంగా మారిపోవడం... ఆ ఇంటి వాతావరణం మారిపోవడం... ఈ దృశ్యాలు సమాజాన్ని కలిచివేస్తున్నాయి. నిపుణులు చెబుతున్నది ఒక్కటే---పిల్లల స్వేచ్ఛను పూర్తిగా ఆపలేం, కానీ వారి భద్రతను మాత్రం నిర్లక్ష్యం చేయకూడదు. పెద్దల పర్యవేక్షణ లేకుండా నీటి దగ్గరకు వెళ్లకూడదని పిల్లలకు ప్రేమగా, కానీ గట్టిగా చెప్పాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు. ఇదే సమయంలో గ్రామస్థాయిలో కూడా అప్రమత్తత అవసరం. ప్రమాదకరమైన బావులు, కాలువల వద్ద రక్షణ చర్యలు తీసుకోవడం, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, పెద్దలు గమనించడం వంటి చర్యలు ఎన్నో ప్రాణాలను కాపాడగలవు. సమ్మర్ సెలవులు పిల్లలకి ఆనందాన్ని ఇవ్వాలి... కానీ తల్లిదండ్రులకి ఆందోళన కాదు. చిన్న జాగ్రత్త... పెద్ద ప్రమాదాన్ని నివారించగలదు. పిల్లల నవ్వులు చిరకాలం వినిపించాలంటే... ప్రతి కుటుంబం, ప్రతి గ్రామం కలిసి బాధ్యత తీసుకోవాల్సిన సమయం ఇదే. ఆలోచించండి.

# ఇరిగేషన్,రెవిన్యూ అధికారులతో ప్రాజెక్టుల పై సమీక్ష సమావేశం..

**భూసేకరణ పనులను వేగవంతం చేయాలి..**

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

**భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి తప్పులకు అస్కారం లేకుండా చూడాలి**

**రైతులకు సమయానికి పరిహారం చెల్లించాలి**

నల్లగొండ ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి ప్రతినిధి): ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణానికి కావాల్సిన భూసేకరణ పనులను వేగవంతం చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో ఇరిగేషన్, రెవిన్యూ, సర్వే అధికారులతో ప్రాజెక్టుల భూసేకరణ పై సమీక్ష సమావేశం



నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఉదయ సముద్రం,అయిటిపాములలిఫ్ట్ ఇరిగేషన్, మాద ఎడవల్లి,



శివన్నగూడెం, డిండి, నక్కలగండి, ఏకేబియర్, పెండ్లిపాకల, చింతచెట్టు తండా ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పనులను త్వరగా పూర్తి చేస్తే వర్ష కాలం వచ్చే లోపు ప్రాజెక్ట్ పనులు వేగవంతం చేయవచ్చని రెవిన్యూ, ఇరిగేషన్, సర్వే అధికారులు సమన్వయము చేసుకుంటూ భూ సేకరణ పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు.భూసేకరణ, పునరావాసం కల్పన,నష్ట పరిహారం చెల్లింపులలో ఆలస్యం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి తప్పులకు అష్కారం లేకుండా రైతులకు సమయానికి పరిహారం చెల్లించాలన్నారు.పునరావాస కేంద్రాలలో రోడ్లు, విద్యుత్, త్రాగు నీరు లాంటి మౌలిక వసతులు పూర్తిస్థాయిలో కల్పించాలని తెలిపారు.ఈ సమావేశానికి రెవిన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి, దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి,ఇతర అధికారులు, ఇరిగేషన్ అధికారులు హాజరయ్యారు.



# వేసవిలో నీటి ఎద్దడి నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలి

### తాగునీటి ఎద్దడి నివారణకు పకడ్బందీ ప్రణాళిక

### అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను వేగవంతం చేయాలి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి):**

వేసవిలో నీటి ఎద్దడి నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని బాలాజీ గ్రాండ్ బ్యాంకెట్ హాల్ లో మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్, మున్సిపల్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.వేసవి కాలంలో త్రాగునీటి ఎద్దడి రాకుండా ఆర్ డబ్ల్యూఎస్, పబ్లిక్ హెల్త్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏఐసీసీ సభ్యులు సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ ప్రణాళిక రూపొందించాలని అన్నారు.వేసవి ప్రారంభమైన దృష్ట్యా నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉన్న విలీన గ్రామాలలోని వార్డులలో ముందస్తుగా గుర్తించి ప్రణాళిక బద్ధంగా మిషన్ భగీరథ నీరు క్రమం తప్పకుండా సరఫరా అయ్యేలా చూడాలన్నారు.గత సంవత్సరం నీటి ఎద్దడిని ఎదుర్కొన్న వార్డులలో సమస్య పునరావృతం కాకుండా చూడాలని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. మిషన్ భగీరథ ఏఈలు క్షేత్ర స్థాయిలో తిరిగి



త్రాగునీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి సరిచేయాలని అన్నారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, తవ్విన గోతులను వెంటనే పూడ్చి, రోడ్లను యథాస్థితికి తీసుకురావాలని. పనులపై ఎప్పటికప్పుడు మున్సిపల్ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హన్మంతరెడ్డి, మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ అధికారులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనిలో భాగంగా గ్రామ సర్పంచ్ బొమ్మ వెంకటేష్ మెడిసిన్ కిట్లు వాటర్ క్యాన్స్ పంపిణీ

దేవరకొండ, పీఏ పల్లి మండలం, ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి): పీఏ పల్లి మండలం పెద్ద గుమ్మడం గ్రామ పంచాయతీలోని ప్రజలకు పెద్ద గుమ్మడం గ్రామ సర్పంచ్ బొమ్మ వెంకటేష్ ఉపాధి హామీ కూలీల పట్ల ఇంతటి బాధ్యతను చాటుకోవడం నిజంగా అభినందనీయం ఎండలు తీవ్రమవుతున్న వేళ, ఉపాధి కూలీల ఆరోగ్యం మరియు దాహం తీర్చడం కోసం మెడిసిన్ కిట్లు మరియు వాటర్ క్యాన్లు పంపిణీ చేయడం చాలా మంచి పని. కూలీల సంక్షేమం కోసం ఇలాంటి చర్యలు తీసుకోవడం ద్వారా వారికి పని పట్ల భరోసా కలుగుతుంది. మంచి మనసుతో సాయం చేసిన సర్పంచ్ కి ఆ గ్రామ ప్రజలు అందరూ చాలా సంతోషించారు వారి యొక్క అభినందనలు తెలిపారు.



# రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు నిర్వహించాలి

### ఉపాధి హామీ పనులను సమర్థవంతంగా నిర్వహించాలి

### జిల్లాలో వేసవిలో త్రాగునీరు ఎద్దడి లేకుండా చూడాలి

### సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్









**సూర్యాపేట కలెక్టరేట్ ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి):**

సూర్యాపేట జిల్లాలో వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్ లో జిల్లాలోని ఆర్డీవోలు,మున్సిపల్ కమిషనర్లు,తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, మిషన్ భగీరథ, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులతో వివిధ శాఖల పనితీరు,చేపట్టవలసిన పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ కు అధికారులు రబీ 2025--26 సీజన్‌కు సంబంధించిన వరి ధాన్యం కొనుగోలులో భాగంగా ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 280 సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.వీటిలో దాదాపు అన్ని సెంటర్లు ప్రారంభించి, ధాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిపిసి సెంటర్ ఇన్‌చార్జిలకు సూచిస్తూ, ధాన్యం కొనుగోలుకు అవసరమైన అన్ని రకాల సామగ్రిని టీపీ సెంటర్లలో సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు.కొనుగోలు ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని ఆదేశించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమర్థవంతంగా కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలన్నారు.జిల్లాలోని అన్ని సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేసి, రైతులకు మెరుగైన సేవలు అందించాలని కోరారు.ఉపాధి హామీ పథకం పనుల గురించి మాట్లాడుతూ గ్రామపంచాయితీలలో సరాసరి 100 మంది కూలీలతో పని చేయించాలని అన్నారు.ఉపాధి హామీలో పనిచేస్తున్న కూలీల అందరికీ ఫేస్ రికగ్నైజేషన్ ద్వారా హాజరు తీసుకోవాలని. నర్సరీలల్లో 100 శాతం జర్మినేషన్ చూడాలని అన్నారు. నర్సరీలకు షేడ్ నెట్ లు ఏర్పాటు చేయాలని, అన్ని రకాల రిజిస్టర్లు నిర్వహించాలని పేర్కొన్నారు. ఉపాధి హామీ నందు అన్ని పనులు యుక్తదార పోర్టల్ నందు గుర్తింపు చేయవలెనని, ముఖ్యంగా నీటి సంరక్షణ పనులు గుర్తించాలని ఆదేశించారు.జిల్లాలో తాగునీటి ఎద్దడి రాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎక్కడైనా సమస్యలు, ఇబ్బందులు కలిగితే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు.ఎఫ్ఐఆర్ మ్యాపింగ్ వేగవంతం చేయాలని, బిఎల్ఓ వెరిఫై చేసి మ్యాపింగ్ ప్రోగ్రాం చేయాలని, బూత్ లెవెల్ ఏజెన్సీలను నియమించాలని అన్నారు.ఫారం పెండెన్సీ పూర్తిచేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, డిఎస్ఓ మోహన్ బాబు, సిపిఓ కిషన్, డిపిఓ యాదగిరి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

### ఎమ్మెల్యే వేముల వీరేశం

### ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

చిట్యాల ఏప్రిల్ 07(ప్రజా జ్యోతి ప్రతినిధి): రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేస్తుందని ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు.చిట్యాల మండలంలోని వట్టిమర్తి,వనిపాకల, పెద్ద కాపర్తి, వెలిమినేడు, గుండ్రంపల్లి, నేరడ, పిట్టంపల్లి,ఎలికట్టె, సుంకేనపల్లి గ్రామాలలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు.రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి,ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరలు పొందాలని రైతులను కోరారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఎవరూ ఇబ్బందులు పడకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తామని తెలిపారు.వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చే టప్పుడు ఆరబెట్టుకొని, తేమ లేకుండా తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉన్నది కాబట్టి రైతులు టార్పాలిన్ కవర్లను ముందు జాగ్రత్తగా ధాన్యం కుప్పలపై కప్పి ఉంచుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులు ఇబ్బందులకు గురికాకుండా అన్ని వసతులు ఏర్పాటు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి,ఎమ్మార్వో విజయ్ కుమార్,ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి, ఎంఏఓ గిరిబాబు, నల్లగొండ జిల్లా డిసిసిబి మాజీ వైస్ చైర్మన్ ఏసి రెడ్డి దయాకర్ రెడ్డి,ఆర్ ఐ జానీ షరీఫ్, పంచాయతీ రాజ్ ఏఈ సందీప్ రెడ్డి, అదనపు ఆర్ ఐ అమర్నాధ్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోకల దేవదాస్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాటం వెంకటేశం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, సర్పంచ్ లు మిర్యాల వెంకన్న, బొంతల



చంద్రారెడ్డి,అందే అండాలు రాములు, నాగంపల్లి శ్యామ్ సుందర్,ఆవుల సుందర్, కట్ల ఆశయ్య,సాగర్ల యాదమ్మ యాదయ్య,ఆవుల సునీత యాదయ్య, కొనెడ్డి మహిపాల్ రెడ్డి,మేడి శ్రీలత శ్రీను, బత్తుల లక్ష్మీ ప్రసన్న నరసింహా గౌడ్,ఉప సర్పంచ్ లు అంతటి స్వప్న సత్తయ్య, మిరియాల మహేందర్,సామిడి సాయి కృష్ణారెడ్డి,బద్దుల లింగస్వామి, నాయకులు జడల చిన్న మల్లయ్య,అంతటి నరసింహ, దుబ్బాక రజినీకాంత్ రెడ్డి,పిశాటి భీష్మారెడ్డి, ఏనుగు రఘుమారెడ్డి, బొంతల అంజిరెడ్డి, కర్నాటి ఉప్పల్ రెడ్డి,ఎద్దుల పూరి కృష్ణ,గుండెబోయిన సైదులు, కోనేటి యుగంధర్,పల్లపు బుద్ధుడు, శిరబోయిన కృష్ణయ్య, ఐతరాజు బిక్షం,కక్కిరేణి బొందయ్య, అద్దెల లింగారెడ్డి, ఉయ్యాల శివ,నాగంపల్లి కిషోర్, పిఏసిఎస్ సెక్రటరీలు బొంతల రాజిరెడ్డి, రాజమల్లు, తదితరులు పాల్గొన్నారు.



# కేరళ ముఖ్యమంత్రి పై సీఎం రేవంత్ రెడ్డి చౌకబారు విమర్శలు అర్ధరహితం

### అసత్య ప్రచారాన్ని సమర్థించుకోవడం కోసం లేఖలు రాయడం సరికాదు

### దేశంలోనే ఆదర్శవంతమైన పాలన కొనసాగిస్తున్న కేరళ మోడల్ దేశానికే ఆదర్శం

### సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి)**

:కేరళలో జరుగుతున్న శాసనసభ ఎన్నికల సందర్భంగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ గారిపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చౌకబారు విమర్శలు చేయడం అర్ధరహితం అని, పైగా తను చేసిన వ్యాఖ్యలను సమర్థించుకోవడం కోసం ఆరు పేజీల లేక విడుదల చేయడం విడ్డూరంగా ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో జరిగిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఆదర్శవంతమైన పాలన సాగిస్తున్న కేరళ రాష్ట్ర మోడల్ ను దేశంలోని అన్ని రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కేరళ అభివృద్ధిలో యూడిఎఫ్ పాత్ర కూడా ఉందని వ్యాఖ్యానించిన ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో గత పాలకుల పాత్ర లేదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత కట్టించిన ఇళ్ల కన్నా కూల్చిన ఇండ్లే ఎక్కువగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. దేశంలో బిజెపి అనుసరిస్తున్న బుల్డోజర్ విధానాలని తెలంగాణలో రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నాడని అన్నారు. కేరళ రాష్ట్రంలో ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన తొలి ప్రభుత్వం ఎల్డిఎఫ్ ఆ రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మీరిచ్చిన ఆరు గ్యారెంటీ ల పథకం నేటికీ సరిగా అమలు కావడం లేదని అన్నారు. మహిళలకు ఇస్తానన్న 2500 రూపాయలు,వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు 4000 వరకు పెంచుతామని చెప్పిన పెన్షన్లు, రైతాంగానికి రైతు భరోసా,బోనస్, కౌలు రైతులకు 12 వేల రూపాయలు,వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు ఎక్కడ అమలు చేశారని ప్రశ్నించారు. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా తెలంగాణలో మీ పాలన కొనసాగుతుందని అన్నారు.రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని, ఆరు గ్యారంటీలను అమలు చేయాలని అడిగితే గత పాలకుల మీద నెపం మోపే పరిస్థితి మీకు దాపురించిందన్నారు. రాష్ట్రంలో సభలు పెట్టి ఉకదంపుడు ఉపన్యాసాలు చేయడమే తప్ప ఎక్కడ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం కోసం చిత్తశుద్ధితో పనిచేయడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర నిధులతో కేరళలో ప్రకటనలు ఇవ్వడం ప్రచారానికి వెళ్లి రాష్ట్ర ఖజానాకు గండి కొడుతున్నారని అన్నారు. గతంలో బీహార్ కు వెళ్లి ప్రచారం చేస్తే అక్కడ కాంగ్రెస్ ఓడిపోయిందని గుర్తు చేశారు నేడు కేరళలో కూడా కాంగ్రెస్ పార్టీకి అదే గతి పడుతుందని తెలిపారు. 10 ఏళ్ల ఎల్డిఎఫ్ పాలనలో కేరళ రాష్ట్రం దేశంలోనే గొప్ప అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ఉందన్నారు. బిజెపి ప్రభుత్వ విధానాలను ఎదుర్కోవడంలో పినరై విజయన్ కీలక పాత్ర పోషిస్తున్నాడని తెలిపారు. కార్మిక లేబర్ కోడులను అమలు చేయబోమని అసెంబ్లీలో తీర్మానం చేసిన రాష్ట్రం కేరళ మాత్రమేనని అన్నారు. నిజంగా బిజెపికి వ్యతిరేకంగా,మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉంటే ఆ ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడులను అమలు చేయబోమని ఎందుకు అసెంబ్లీలో తీర్మానం చేయలేదని ప్రశ్నించారు. రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్న బిజెపి విధానాలను ప్రతిఘటించడంలో విజయన్ అగ్రభాగంలో ఉన్నాడని తెలిపారు. రాష్ట్రంలో బిజెపిని తిడుతూనే ప్రధానమంత్రి దగ్గరికి వెళ్లి మోకరిల్లె సంస్కృతి నీదని అన్నారు.




బిజెపికి సంబంధించిన పెద్ద నాయకుల పాఠశాలలను ప్రారంభించడానికి కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రిగా ఎలా వెళ్తారని ప్రశ్నించారు. అంటే లోపాయికారిగా బిజెపితో స్నేహాన్ని కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. గురిగింజ తననీతి ఎరుగనట్టుగా రేవంత్ రెడ్డి తన లోపాలను పక్కనపెట్టి ఇతరులపై అబద్ధపు ప్రచారాలు చేయడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. ఎల్ డి ఎఫ్ ప్రభుత్వం పైన విమర్శలు మానుకోవాలని హితవు పలికారు. నిజంగా తెలంగాణ రాష్ట్రంలో నువ్వు చేసిన అభివృద్ధి ఏంటో బహిరంగ చర్చకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న, ధనియాకుల శ్రీకాంత్, నాయకులు చినపంగి నరసయ్య,మామిడి సుందరయ్య,పిడమర్తి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు: ఎమ్మెల్యే వేముల వీరేశం

## ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**చిట్యాల ఏప్రిల్ 07(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

రైతులు దళారులను నమ్మకుండా ప్రభుత్వ నిర్ణయించిన మద్దతు ధరకే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో విక్రయించాలని నకిరేకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ వేముల వీరేశం అన్నారు. చిట్యాల పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర ప్రకారం కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని రైతు పండించిన చివరి గింజ వరకు ధాన్యమును కొనుగోలు చేస్తామని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పట్టాను విక్రయించుకునేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అకాల వర్షాలు పడే సమయం ఉంది కాబట్టి రైతులు ముందు జాగ్రత్తగా ధాన్యం కుప్పలపై తార్పాన్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పందిరి గీతా రమేష్, ఎమ్మార్వో ఎం. విజయ్ కుమార్, ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నరా వినోద మోహన్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి పగిడిమరి గిరిబాబు, ఆర్ ఐ జాని షరీఫ్, మున్సిపల్ వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీ లక్ష్మీ సైదులు, కౌన్సిలర్లు ఏర్పుల పరమేష్ కుక్కల మోహన్, బొబ్బిల సందీపా రాంరెడ్డి, కోనేటి ఎల్లయ్య దేశపాక లతా రాజేష్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, పట్టణ పార్టీ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య, కోమటిరెడ్డి రామిరెడ్డి, ఏద్దులపురీ కృష్ణ, ఎస్.కె ఇబ్రహీం, అద్దెల లింగారెడ్డి, సిలువేరు శేఖర్, ఏళ్ల చంద్రశేఖర్, కొసనం అశోక్, రెముడల నరసింహ తదితరులు పాల్గొన్నారు.





# పేదల స్వంతింటి కల కాంగ్రెస్ తోనే సాకారం

**కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ధరావత్ వీరన్న నాయక్**

చివ్వెంల ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి):పేదల స్వంతింటి కల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే సాకారం అవుతుందని మండల పార్టీ అధ్యక్షులు ధరావత్ వీరన్న నాయక్ అన్నారు.మంగళవారం మండల పరిధిలోని బధ్యతండా గ్రామంలో బానోతు సైదమ్మ కృష్ణల నూతన ఇందిరమ్మ ఇళ్లను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు 10 సంవత్సరాల్లో ఒక్కరికి కూడా ఇల్లు ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎప్పటికీ అర్హులైన వారందరికి ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. మొదటి విడతలో మండల వ్యాప్తంగా 545 ఇండ్లు మంజూరు కాగా ఇప్పటి అన్ని ఇండ్లు పూర్తి కావస్తున్నాయని తెలిపారు. మొదటి విడతలో ఇండ్లు రాని వారు బాధ పడవద్దని వారికి రెండవ విడతలో అర్హులైన వారందరికి ఇండ్లు ఇండ్లు వస్తాయని చెప్పారు. ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. రెండవ విడతలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, డిసిసి అధ్యక్షుడు గుడిపాటి నరసయ్యల సహకారతో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానాని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు ధారవత్ కనకమ్మ సోమాని నాయక్, బానోతు వెంకన్న నాయక్, మాజీ సర్పంచ్ పద్మ మంగ్తియా, నాయకులు బానోతు రాజా, చంప్లా, నాగేశ్వర్ రావు, శ్రీను నాయక్, దేవ్ల నాయక్, లాలూ నాయక్, సైదా నాయక్, భాష నాయక్, వీరన్న నాయక్, నాగు నాయక్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.



# వేలాది జనం మధ్య లో ఘనంగా బాబా ఇన్ఫ్రాస్ట్రక్చర్ చైర్మన్ మజీద్ బాబా జన్మదిన వేడుకలు



**భువనగిరి,ఏప్రిల్ 7**

(ప్రజాజ్యోతి)బాబా ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలపర్స్,అధినేత ఎంఏ, మజీద్ బాబా జన్మదినాన్ని వేలాది జనం మధ్యలో జరుపుకున్నారు.ఈ సందర్భంగా పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి స్పెషల్ గిఫ్ట్ అందజేసి శుభాకాంక్షలు తెలిపిన మైనారిటీ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్ష కార్యదర్శి ఎండీ ఇంతియాజ్ అహ్మద్ ఎండీ ఇస్తియాక్ అహ్మద్ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అన్న అంటే నేనున్నానని ఆపదలో ఆదుకునే మంచి మనసున్న నాయకులు,తన ఇంటి గడప ఎవరు తొక్కిన కుల మతాలకు అతీతంగా వారికి సహాయాన్ని అందజేస్తూ ఎల్లప్పుడు పేద ప్రజల కష్ట సుఖాలలో పాలు పంచుకుంటూ ఎందరో యువకులకు రాజకీయం గా ప్రోత్సహించి,ఎన్నికల్లో కౌన్సిలర్ లుగా సర్పంచ్ లు వార్డు మెంబర్ లుగా మున్సి పాలిటీ చైర్మన్ లుగా తీర్చి దిద్దిన ఘనత మజీద్ బాబది అని అన్నారు.అదే విధంగా, నిరు పేద వారి పెళ్లిళ్లకు, మరియు పేద,వారి చదువుకు ఆర్థికంగా సహకరిస్తూ యువత ను ఎల్లప్పుడూ రాజకీయంగా మరియు వ్యాపార రంగం లో ప్రోత్స హిస్తూ,అంచె లంచెలుగా ఎదిగి,నేడు ఉన్నత స్థానం లో ఉంటూ ఎల్లప్పుడూ ప్రజా కష్ట సుఖాలలో పాలు పంచుకునే మజీద్ బాబా అష్ట ఐశ్వర్యాలతో,ఆయు రారోగ్యాలతో సదా వర్ధిల్లాలని ఇటువంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసారా ఆకాన్షించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అడ్వకెట్ కౌసర్ అభిమానులు శ్రీయోభి లాషులు పాల్గొన్నారు




# వలస వాదివి అభివృద్ధి వ్యతిరేకివి...- -నియోజకవర్గ ప్రజలు మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ పాలనకు చరమగీతం పాడి

**–సొంత నాయకులపై కేసులు పెట్టిన చరిత్ర బిఆర్ ఎస్ పార్టీ**

నిడమనూరు, ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి):వలస వాదివి అభివృద్ధి వ్యతిరేకివి కాబట్టే నియోజకవర్గ ప్రజలు మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్ కు పట్టం కట్టారని నిడమానూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం ,స్థానిక మార్కెట్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతు మాజీ ఎమ్మెల్యే ,స్థానిక,మున్సిపల్ ఎన్నికల్లో ఫలితాలను చూసి జీర్ణించుకోలేక మచ్చలేని మా నాయకుని పైన తప్పుడు ఆరోపణలు చేయడం తగదని హితవు పలికారు. మెసిలితే ఇసుక దందా గురించి మాట్లాడుతున్నారు .ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి చట్ట ప్రకారం తీసుకోవడం మా నాయకుల ద్వారా మేము నేర్చుకున్నామని.. గతంలో మీరు ఇసుక దందా చేసిన చరిత్ర తెలిసే ప్రజలు మాకు మా నాయకునికి అధికారం అప్ప చెప్పారని విమర్శించారు. ముఖ్యంగా పోలీసు వారి మీద పేకాట, గంజాయి మీద మీకు మాట్లాడే అర్హత లేదు గతంలో మీ నాయకులే ఇవి నడిపించి పోలీసులకు దొరికిన చరిత్ర మీది పదేళ్ల కాలంలో ఒక



ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన పాపాన పోని మీరు జానారెడ్డి కుటుంబం పై అవాకలు చివాకులు పేలడం సరైనది కాదు దిగజారుడు రాజకీయాలు చేసి మీ స్థాయిని దిగజార్చుకోవద్దన్నారు.అదేవిధంగా గతంలో మీ పార్టీ నాయకులపై కేసులు పెట్టిన చరిత్ర మీది

గత ప్రభుత్వంలో చేసిన పోలీసు జులుం కంటే ఇప్పుడు ఎవరి ప్రమేయం లేకుండా పోలీసు వ్యవస్థ చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంది తప్పుడు ఆరోపణలు మానుకోవాలని అన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ, నాయకులు, కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు...ః నిడమానూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం

**–ఊట్కూరులో ధాన్యం కొనుగోలు ప్రారంభం**

నిడమానూరు, ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి)ః మండలంలోని ఊట్కూరు గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం డిఆర్డిఓ పిడి రాజశేఖర్ రెడ్డి, నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం లు కలిసి ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించే మద్దతు ధర పొందాలన్నారు . ఊట్కూరు ఐకేపి ధాన్యం కొనుగోలు కేంద్రాలన్ని దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యపు ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని తెలియజేశారు.అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఎటువంటి ఇబ్బంది కలుగకూడదని రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రబీ పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు.రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని రైతులు దళారులకు తక్కువ ధరకు అమ్మకుని నష్టపోకూడదని రైతులు తాలు,పొల్లు లేకుండా దాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే ప్రభుత్వ మద్దతు ధర ..ఏ1 ధర 2389,బి రకం ధర 2369లు పొందాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కురుమేటి వసుమతి నరసింహ, తహశీల్దార్ జంగాల



కృష్ణయ్య,నిడమానూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పీటిసి నందికొండ రామేశ్వరి మట్టా రెడ్డి, పిసిసి డెలికేట్ ముంగి శివ మారయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంకతి వెంకటరమణ,కోండా శ్రీనివాస్ రెడ్డి , ఏవో ముని కృష్ణ, ఏపిఎం నరహరి,తుమ్మడం సర్పంచ్ బుర్రి వెంకటశ్వర్లు, ఊట్కూర్ మాజీ సర్పంచ్ నర్సింగ్ విజయకుమార్ ,ప్యాక్స్ డైరెక్టర్ కేశబొన జానయ్య ,బత్తిని నరేందర్ ,జేరిపోతుల నాగయ్య ,సంఘం లీడర్స్,ఏఈవో మహేష్ ,మాజీ సర్పంచ్ లపోరం అధ్యక్షుడు పోలే డేవిడ్,మేరెడ్డి వెంకట్ రమణ,ఐకేపీ సిబ్బంది ,గ్రామ సంఘ బంధం కమిటీ,పలువురు కాంగ్రెస్ పార్టీనాయకులు, కార్యకర్తలు ,గ్రామప్రజలు,తదితరులు,పాల్గొన్నారు



